ప్రజా కలం

# "జిజ్ఞాస"లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



మెట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా కలం ప్రతినిధి) : మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మరియు బీకాం చదువుతున్న మొత్తం 12 మంది విద్యార్థులు జిజ్ఞాస కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో వివిధ సబ్జెక్టులలో నిర్వహించనున్న పోటీలలో భాగంగా తెలుగు, అర్థశాస్త్రం సబ్జెక్టులలో ఎంపికయ్యారని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున జరిగిన "విద్యార్థుల అభినందన కార్యక్రమం"లో భాగంగా బీఏలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అంబిక, శివకుమారి, నవ్య శ్రీ,అమల, రుచిత, మానసలతో పాటు అర్థశాస్త్రం ఉపన్యాసకులు, పర్యవేక్షకులు కే.వెంకయ్యలకు బొకేను అందజేశారు. అదే విధంగా తెలుగు సబ్జెక్టులో బీ.కాం,బీ.ఏ విద్యార్థులైన రజిత, పూజిత, గౌతమి,మనీషా, పూజ,రవీణలు "జిజ్ఞాస"కు ఎంపికైనందుకు ప్రిన్సిపాల్ విద్యార్థులకు బొకేను ఇచ్చి వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గల మొత్తం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నుంచి 15 వివిధ సబ్జెక్టుల కోసం మొత్తం 855 స్టడీ ప్రాజెక్టులు వచ్చాయని, దాంట్లో నుంచి 285 ప్రాజెక్టులను కళాశాల విద్యా కమిషనర్ ఎంపిక చేశారని అన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిజ్ఞాస కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో నిర్వహించనున్న పోటీలలో మెట్ పల్లి కళాశాల నుంచి తెలుగు, అర్థశాస్త్రం పర్యవేక్షకులు, విద్యార్థులు పాల్గొనటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు 25 వేల రూపాయలు, ద్వితీయ స్థానం

బహుమతి లభిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ పోటీలలో తప్పకుండా బహుమతిని తీసుకరావాలని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అర్థశాస్త్రం ఉపన్యాసకులు, పర్యవేక్షకులు వెంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాజెక్టులను గురించి స్పష్టంగా వివరించాలని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థుల కృషి వల్లనే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు బిల్ల రాజేందర్, మనోజ్ కుమార్, మధుబాబు, అంజయ్య, శరణ్య